జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 27 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7


## రాజ్యాంగం ద్వారానే అన్ని రంగాలవారికి సమాన అవకాశాలు – జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్26 (ప్రజాజ్యోతి ):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులు ,సిబ్బందితో

మిగతా 2 లో...





## సరికొత్త జోష్‌తో...


2 లో..

# సింగరేణి వైభవం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి సరికొత్త జోష్
- బొగ్గు తవ్వకాలలో దూకుడు.. వ్యాపార విస్తరణలో ముందు చూపు
- కార్మికుల సంక్షేమం, కొత్త ఉద్యోగాలకు అవకాశం
- ప్రభుత్వ దిశ నిర్దేశంతో కొత్త వైభవం
- రేవంత్, భట్టి, బలరాం ల కలయికతో సంస్థ బలమైన అడుగులు
- కొత్త గనుల అన్వేషణ, వ్యాపార విస్తరణ ప్రణాళికలు
- సంస్థ పటిష్టతకు మరిన్ని నిర్ణయాలు..!

134 యేళ్ళ సింగరేణి ప్రస్తుత ఏడాది కాలంగా సరికొత్త జోష్ తో ముందుకు వెళుతూ ప్రపంచంలో తన వైభవాన్ని చాటుకుంటుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్దేశిత లక్ష్యాన్ని నిర్ణయత్మకంగా చేరువై.. బొగ్గు తవ్వకాలలో తన మెటిని ప్రదర్శించుకుంది. ఏ ప్రభుత్వరంగ సంస్థ చెల్లించని లాభాల వాటాను తన ఉద్యోగులకు (కాంట్రాక్ట్ కార్మికులతో సహా) అత్యధికంగా చెల్లించి.. సంస్థ వృద్ధికి తోడ్పడే వారి పట్ల సిరులమాగానికి ఉన్న విశ్వసనీయతను చాటుకుంది. దీనితోపాటు బొగ్గు తవ్వకాలలో దూకుడు, వ్యాపార విస్తరణలో ముందు చూపు, కొత్త ఉద్యోగాలు, సమయానుసారం పదోన్నతులు, కార్మిక సంక్షేమంలో మరో ముందడుగు వేస్తూ గతాన్ని మించిన జోష్ తో సంస్థ ఈ యేడు పనిచేస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి తీసుకున్న సముచిత నిర్ణయాలే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# ఈ-వాహనాల జోరు..

- విద్యుత్ వాహనాలకు పలు మినహాయింపులు
- రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు వంద శాతం రాయితీ
- ఈవీ నూతన పాలసీ జీవో 41 విడుదలతో వాహనదారుల హర్షం
- పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వ తోడ్పాటు



రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ ,డీజిల్ ధరల సమస్యను అధిగమించడం సగటు మానవులకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో పర్యావరణ హితాన్ని, ఖర్చును తగ్గించుకునేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతుండడం ప్రస్తుత మార్కెట్లో కనిపిస్తోంది. విద్యుత్ వాహనాలపై రోడ్డుట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలను పూర్తిస్థాయిలో మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వాహనదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ మేరకు 'న్యూ ఈవీ పాలసీ' ఉత్తర్వుల జీవో 41 జారీచేసింది.

2 లో...

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



### సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం – ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని బొమ్మనపల్లి లో బేతంపూడి సహకార సంఘం పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన

మిగతా 2 లో...

5 లో..

## రైతులు, గిరిజనులు వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

6 లో..

## ఆశీర్వదించారు అభివృద్ధి చేసి చూపిస్తా

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి...)

వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. అలాగే దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు అని అన్నారు. బొమ్మనపల్లి, సంపత్ నగర్, బోడు, టేకులపల్లి లలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, సొసైటీ డైరెక్టర్లు ఏలూరి కోటేశ్వరరావు, గుడిపూడి కృష్ణార్జునరావ్, ఉల్లోజు ఉదయ్, డీటీ ముత్తయ్య, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యాదేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, బుర్ర ధర్మయ్యగౌడ్, ఇది గణేష్, పోషాలు, రవి, సర్దార్, ప్రజలు పాల్గొన్నారు.

## 19 వ త్రైవార్షిక మహాసభలను జయప్రదం చేయాలి:



**కొత్తగూడెం సింగరేణి / నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):**

అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ 19 వ త్రైవార్షిక మహాసభలను జయప్రదం చేయాలని ఎబికెఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం ABKMS సంఘం కార్యాలయంలో కేంద్ర ఉపాధ్యక్షులు భవన్ బి.రాంసింగ్, అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశము నిర్వహించారు. ముఖ్య అతిధులుగా , ABKMS కార్యదర్శి మాధవ నాయక్ , మెంబర్ JBCCI & CPRMS-NE హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 & 23 ఫిబ్రవరి 2025న అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ మహాసభలు రామగుండంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహా సభల సమావేశానికి దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లోని ముఖ్య బాధ్యతల్లో ఉన్న సుమారు 1000 మంది బిఎంఎస్ యూనియన్ కార్యకర్తలు, ప్రతినిధులు, బిఎంఎస్ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కు 32 సంవత్సరాల తరువాత ఈ గొప్ప అవకాశం కలిగిందని తెలిపారు. 1992 లో సింగరేణి యందు రామగుండంలో నిర్వహించారు. బిఎంఎస్ యూనియన్ కార్యకర్తలు ఈ గొప్ప అవకాశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్ పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, వినయ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, యం శ్రీనివాస్ కార్యాలయ కార్యదర్శి , ఏరియా ఉపాధ్యక్షులు జివి కృష్ణారెడ్డి, నాయిని సైదులు, ఏరియా కార్యదర్శులు ఉట్ల గణేశ్, నాగ ప్రసాద్, లీల కృష్ణ, పిట్ సెక్రెటరీలు మల్లా రెడ్డి, నాగేశ్వర్ రావు, అయిత రవి, వీరకుమార్, ఠాకూర్, K.రాజేశ్, ఇసాక్, శ్రవణ్ కుమార్, A.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర రావు, చారి, అజయ్ కుమార్, సుందర్ రావు, కాంట్రాక్ట్ యునియన్ ప్రధాన కార్యదర్శి , నాగేశ్వర రావు, సాయి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కొత్తగూడెం సింగరేణి / నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):**

కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ జిఎం కార్యలయం లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత జిఎం ఎం. షాలేం రాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళీ రాజ్యాంగ ప్రవేశిక స్వరూపాన్ని చదివి వినిపించారు. అనంతరం ఏరియా జిఎం మాట్లాడుతూ ప్రతీ ఏడాది రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 26-01-1950 అయినా రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది 26-11-1949 అని తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్" అనే నినాదంతో ఈ రోజునుండి సంవత్సరం కాలం పాటు వివిధ నిర్దేశిత కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో యూనియన్ ప్రతినిధులు గుర్తింపు ప్రతినిధి కుమారి కే. సౌజన్య, ప్రతినిధ్య సంఘం ప్రతినిధులు ఎండి. గౌస్, సిహెచ్. సాగర్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డి.జి.ఎం. (ఐ.ఈ.డి) ఎన్. యోహాన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాస రావు పాటు అన్ని శాఖల అధిపతులు జిఎం కార్యాలయ సిబ్బంధి పాల్గొన్నారు.

# సరికొత్త జోష్ తో సింగరేణి వైభవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):**



అప్పటివరకు ప్రైవేటీకరణ, బకాయిల భారం, కొత్త గనుల సమస్యలతో సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని దేశమంతా ప్రచారం జోరుగా నడుస్తోంది. అప్పుడే రాష్ట్రంలో ప్రభుత్వం చేజిక్కించుకున్న కాంగ్రెస్ సంస్థ పై శ్రద్ధ వహించింది. నెలరోజుల వ్యవధిలోనే సంస్థ సీఎండి ని మార్చి ప్రక్షాళన వైపు అడుగు వేసింది. అయితే కొత్త చైర్మన్‌ను నియమించడంలో సర్కార్ పెద్దలు వినూత్నంగా ఆలోచించారు. అప్పటికే ఐదేళ్ల అనుభవంతో సంస్థలోని అన్ని విభాగాలపై పట్టున్న బలరాంకు ఈ బాధ్యతలు అప్పగించి దిశా నిర్దేశం చేశారు. అది మొదలు సంస్థ పనితీరు మరింత మెరుగుపడుతూ అత్యధిక అభివృద్ధి వైపు అడుగులు వేసింది. గత ఆర్థిక ఏడాది నిర్దేశిత లక్ష్యానికి చేరువయ్యేందుకు మూడు నెలల సమయమే ఉన్నా.. నయా ప్రభుత్వం, సిఎండి ఇచ్చిన జోష్ తో అధికారులు కార్మికులు సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేశారు. చరిత్రలో ఎన్నడు చూడని లాభాలను సింగరేణి ఆ యేడు అర్జించింది. దీంతోపాటు డిప్యూటీ సీఎం సంస్థపై మరింత దృష్టి సారించడం, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం, సిఎండి సైతం ప్రతి అంశాన్ని ప్రభుత్వంతో చర్చించడం వల్ల కొత్త గనుల సమస్యను అధిగమించే దిశగా ముందడుగు వేశారు. కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా వ్యాపారన విస్తరణలో భాగంగా.. థర్మల్, సోలార్, పవన, పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ తయారీపై మరింత దృష్టి సారించారు. పర్యావరణహితానికై కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంట్ సైతం నెలకొల్పారు. ప్రస్తుతానికి సోలార్ విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. కార్మికుల సంక్షేమంతో పాటు సంస్థ మరింత వృద్ధి వైపు బలమైన అడుగులు వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**ఈ ఏడాదిలోపు..**

ఈ ఏడాది సంస్థ ఆర్థిక క్రమశిక్షణతో పాటు, అత్యంత జోష్ తో పనిచేయడం వల్ల మొదటి అర్ధ భాగంలోనే గతానికి కన్నా 36 శాతం అధిక వృద్ధిరేటును నమోదు చేసింది. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి , యంత్రాల వినియోగాన్ని పెంచడంపై సంస్థవ్యాప్తంగా నిర్వహించిన 'ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర' అనే కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉత్పత్తి, ఉత్పాదక, కార్మికుల బాధ్యత పై ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పెద్దలే శ్రీకారం చుట్టారు. దీనిని సంస్థ సీఎండి, అధికారులు విజయవంతంగా నిర్వహించారు. దీంతో కష్టంచి పని చేస్తేనే కంపెనీకి, ఉద్యోగులకు మనుగడ ఉంటుందనే విషయాన్ని బలంగా చెప్పగలిగారు. డిపెండింగ్ ఉద్యోగాలను యధావిధిగా కొనసాగిస్తూ.. 1400 మందికి, కొత్త ఉద్యోగ అవకాశాల ద్వారా 600 మంది నిరుద్యోగులకి నియామకాలు జరిపారు. అంతర్గత ఉద్యోగులకు కూడా పదోన్నతికి ఈ ఏడాదే ఎక్కువ మేరా అవకాశాలు కల్పించారు. పర్మినెంట్ ఉద్యోగులకి ఉచిత ప్రమాద బీమాగా రూ. కోటి, కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల పథకాన్ని పూర్తి విధివిధానాలతో అందిస్తున్నారు. నిరుద్యోగులకి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ నెలకొల్పడంతోపాటు, సంస్థవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలలో 80% స్థానికులకే ఇవ్వాలన్న నిబంధనను ఏర్పాటు చేశారు. చరిత్రలో ఎన్నడులేని విధంగా సివిల్ సర్వీసెస్‌కు సన్నదమవుతున్న వారికి లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని 'రాజీవ్ గాంధీ అభయహస్తం' పథకం ద్వారా అందిస్తున్నారు. అత్యధికంగా లాభాల వాటా, దీపావళి బోనస్‌ను ఉద్యోగులకి అందివడమే కాకుండా.. సంస్థ భవిష్యత్తు ప్రణాళిక కోసం కొంత నిధులను కేటాయించడం ఇదే ప్రథమం. దీన్నిబట్టి అర్థమవుతోంది సంస్థ పునాదులను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి నిబద్ధతతో పనిచేస్తుందోనని. ప్రభుత్వ రంగ సంస్థలకు ఆయా ప్రభుత్వాలు సహకరిస్తే ఎలాంటి సత్ఫలితాలు వస్తాయో.. ప్రస్తుతం సింగరేణి ప్రదర్శిస్తున్న తీరు ఓ నిదర్శనంలా నిలుస్తుంది.

### శ్రామికునికి సర్కార్ తోడైతే ....

సివిల్ సర్వెంట్ అయినప్పటికీ .. అహర్నిషలు పనిచేస్తూ శ్రామికునిగా పేరొందిన అధికారికి రాష్ట్ర సర్కార్ ప్రోత్సాహకం తోడైతే విధి నిర్వహణ కార్మికుల సంక్షేమం సంస్థ వృద్ధిపై నిబద్ధత గల సేవలు ఎలా అందిస్తారో ఎన్.బలరాం ఐఆర్ఎస్ పనితనం ఇందుకు ప్రత్యక్ష ఉదహరణగా నిలుస్తుంది. కంపెనీలో డైరెక్టర్ పా, ఫైనాన్స్ గా కొనసాగుతున్న ఇతనికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పదోన్నతి కల్పించి సంస్థ బాధ్యతను అప్పగించిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం దిశా నిర్దేశంతో సింగరేణి పని తీరును మెరుగుపరిచేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ప్రతీ కార్మికునికి సంస్థ సిఎండిని కలిసే అవకాశం ఇస్తూ "కాంగ్రెస్ ప్రభుత్వం - ప్రజల ప్రభుత్వం" అన్న శీర్షికకు నిబద్ధత కల్పిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలత్ పాటు కోల్ బెల్ట్ ప్రాంతాల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇక "ఈ-వాహనాల" జోరు

**భద్రాచలం, నవంబర్ 26, (ప్రజాజ్యోతి ):**

గతంలో ఇంటింటికీ ఓ సైకిల్ ఉండేది. ప్రస్తుతం కాలం ఉరుకుల పరుగులమయంగా మారింది. ఏ కొద్ది దూరం వెళ్లాలన్నా బైక్ తప్పనిసరి అయ్యింది. ఈ క్రమంలోనే వాహనదారులంతా తమ పాత వాహనాల స్థానంలో విద్యుత్ తో నడిచే స్కూటీలు, బైక్లు, ఇతర వాహనాలపై మొగ్గు చూపుతున్నారు. ఉద్యోగ, ఉపాధి, వాణిజ్య అవసరాలు కలిగిన వ్యక్తులంతా ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆ వాహనాల సంఖ్య జిల్లాలో గణనీయంగా పెరుగుతోంది. మరో వైపు పెరుగు తున్న వాహన కాలుష్యం రీత్యా ఎలక్ట్రిక్ వాహ నాలకు తగిన ప్రోత్సాహంతో కూడిన మినహాయింపులు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు మరింత ఎక్కు వయ్యే అవకాశాలు ఉన్నాయి. వీటికోసం తగినన్ని చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కూడా అవసరమని వాహ నదారులు పేర్కొంటున్నారు. ఈ వాహనాలు రూ.60 వేల నుండి 2లక్షల వరకు కూడా ధరల్లో లభ్యమవుతున్నాయి.

**రిజిస్ట్రేషన్ ఉచితం......**



ఎలక్ట్రిక్ వాహనాలలో 250 వాట్ల కంటే తక్కువ శక్తిని కలిగి ఉండి గంటకు 25 కిలోమీటర్ల కంటే తక్కువ వేగం కలిగిన సామర్థ్యం ఉన్న వాహనాలకు ఎటువంటి రిజిస్ట్రేషన్ అవసరం లేదు. అంత కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్నవాటిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉండేది. తాజాగా విద్యుత్ తో నడిచే అన్ని వాహనాలకు కూడా పూర్తిస్థాయి రిజిస్ట్రేషన్ చార్జీలు, రోడ్డుట్యాక్స్ రద్దు చేయడంతో వీటి కొనుగోలు మరింత పెరిగే అవకాశం ఉందని వాహన అమ్మకందారుల డీలర్లు, రవాణాశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఈ-వాహనాలు వాడండి : చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,టి యన్ జి ఓ మాజీ అధ్యక్షులు**

గతంలో పెట్రోల్ బైక్ ఉండేది. రోజుకు సగ టున రూ.200 పెట్రోల్ కోసం వెచ్చించాల్సి వచ్చేది. దాన్ని అమ్మేసి కొన్ని నెలల క్రితం ఎల క్ట్రిక్ బైక్ కొనుగోలు చేశా. రెండు మూడు రోజులకో సారి చార్జింగ్ పెడుతున్నా. పెట్రోల్ ఖర్చు తప్పింది. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావడం సంతోషాన్నిస్తోంది.

**పెట్రోల్ ఖర్చు తప్పింది: మేడూరి రమేష్ చంద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు**

నన్నపనేని ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను .పాఠశాల అనంతరం యు టియాఫ్ సంఘము కార్య కలాపాల్లో భాగంగా వివిధ ప్రాంతాలు తిరగాల్సి వస్తోంది. గతంలో పెట్రోల్ తో నడిచే బైక్ ఉండేది. కొన్నినెలల క్రితం దానిని అమ్మేసి ఎలక్ట్రిక్ చార్జింగ్ స్కూటీ తీసుకున్నాను . పెట్రోల్ ఖర్చు తప్పింది , కుటుంబ సభ్యులంతా సులభంగా నడుపుతున్నారు . నెలకు దాదాపు రూ.5వేలకు పైగా అయ్యే ఖర్చు తప్పింది . అంతేకాకుండా సాధారణ వాహ నాలతో పోల్చితే కాలుష్య రహితంగా కూడా ఉంటుంది.

### రాజ్యాంగం ద్వారానే అన్ని రంగాలవారికి సమాన అవకాశా లు

(మొదటి పేజీ తరువాయి...)

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారానే భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయన్నారు . రాజ్యంగం వల్లనే నేడు అందరూ అన్ని రకాల ఫలాలు పొందుతున్నారన్నారు . ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యంగానికి తగ్గట్టు నడుస్తున్నాయని, అతిపెద్ద ప్రజా స్వామ్య దేశమైన భారతదేశంలోని మన రా జ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ కా ర్య క్రమంలో ఉపాధి కల్పన అధికా రి శ్రీరాం , సిపిఒ సంజీవ్ రావు , బిసి సంక్షేమ అధికారి ఇందిరా , వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు .

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే రాందాస్



జూలూరుపాడు,నవంబర్ 26 (ప్రజాజ్యోతి )

జూలూరుపాడు మండల పరిధిలోని గంగారం తండా గాంధీనగర్ గ్రామాల్లో సుమారు మూడున్నర లక్షల విలువగల అభివృద్ధి పనులను మంగళ వారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి సార ధ్యంలో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తుం దని అందులో భాగంగానే పలు అభి వృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు, 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడిన కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు, మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఘనత కేసీఆర్ దక్కించుకున్నాడని అన్నారు, రుణమాఫీ అనేది సాహసోపే తమైన నిర్ణయం అని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఇందిరమ్మ రాజ్యం అన్నారు డిసెంబర్లో రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కార్యక్రమాలను అమలు పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం శాయశక్తుల ప్రయత్నం చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయ కులు దుద్దుకూరు మధుసూదన్ రావు, మాలోతు మంగీలాల్ నాయక్, ధారా వత్ రాంబాబు, ఆర్కే నాయుడు, నర సింహారావు, సురేష్, రాంబాబు, పాల్గొన్నారు.

# హైటెక్ కాలనీలో సివిల్ ఇంచార్జికు వినతిపత్రం

### సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దు చేయండి

### కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలి అని డిమాండ్ – టి యు సి ఐ



టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి:

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దు చేయాలి,హైటెక్ కాలనీలో సివిల్ ఇంచార్జికు సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇండియా టియుసిఐ (అను బంధ) సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందజేశారు. హైటెక్ కాలనీ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద మంగళవారం ఏర్పా టు చేసిన సమావేశం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్య దర్శి జరుపూల సుందర్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు,శుభం అత్యవసరం కార్య క్రమం వల్ల డ్యూటీకి హాజరు కాకపోతే ఆప్సెంట్ గా పరిగణించాలి అని అన్నారు. కానీ సింగరేణిలో మాత్రం పెనాల్టీలు వేసి కాంట్రాక్టర్లు ముక్కుపిం డి వసూలు చేస్తున్నారు అని వారు ఆరో పించారు. మొదటి రోజు ఒక మాస్టర్, రెండవ రోజు ఆబ్సెంట్ అయితే రెండు మాస్టర్లు మూడవ రోజు ఆబ్సెంట్ అయి తే మూడు మాస్టర్లకు వచ్చే పైసలు పెనా ల్టీలు వేస్తున్నారు. ఇది అనాగరిక చర్య గా యూనియన్స్ నెత్తి నోరు కొట్టుకున్న ఈ పెనాల్టీలు రద్దు చేయడంలేదు అని ఆరోపించారు.కార్మికులు ఈ పెనాల్టీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల ఓట్ల తో గెలిచిన ప్రజాప్రతినిధులు ఈ పెనా ల్టీల రద్దు విషయంలో జోక్యం చేసుకొని రద్దుచేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంచే విషయములో గవర్నమెంట్ బడ్జెట్ అవసరంలేదన్నారు. మీ నోటి మాట ద్వారా చెబితే చాలు అన్నారు. జీతాలు పెరగక సింగరేణిలో కాంట్రాక్టు కార్మి కులు దుర్భరమైన జీవితం గడుపుతు న్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా జీతాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. సింగరేణిలో పెనా ల్టీలను రద్దు చేయాలని రైల్వే సైడ్ లో పని చేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, లాభాలలో వాటాలో మిగిలి పోయిన కార్మికులకు 5 వేల రూపా యలు సోలార్ తదితర డిపార్ట్మెంట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, కాంట్రాక్టు కార్మికుల నాయ కులు షఫీ, శివ, బాలు ఉప్పయ్య నాగ మణి ఎర్రమ్మ జ్యోతి శారద కౌసల్య రవి సూర్య భోజ్య తదితరులు పాల్గొన్నారు.

## జియంను సన్మానించిన ఖాజా గౌస్ మోయినుద్దీన్



ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:

ఈనెల 30న పదవీ విరమణ చేయనున్న ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను మంగళవారం జేకే ఓసి లో ఆల్ ఇండియా అసంఘటిత ఉద్యోగులు, కార్మికుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్య దర్శి యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జనరల్ మేనే జర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి జాన్ ఆనంద్ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని కొనియా డారు. పట్టణ ప్రజలతో పాటు కార్మికులు, కార్మిక కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీకే కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానం, 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ లు, లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఉత్పత్తిలో సింగరేణి వ్యాప్తంగా ఇల్లందు ఏరియా ప్రథమ స్థానంలో నిలి చేందుకు జియం జాన్ ఆనంద్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. అంతేకాకుండా జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు అనుమతులు వచ్చేందుకు నిరంతరం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



జూలూరుపాడు , నవంబర్ 26 (ప్రజాజ్యోతి )

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు లోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత అయినడా "బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాసి అమలులోకి తెచ్చినడా "బిఆర్ అంబేద్కర్ ను ప్రజలు ఎప్పటికీ చిరస్మరణీయుడుగా గుర్తుంచుకుంటారని అలాంటి గొప్ప వ్యక్తికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చడం చాలా గర్వంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో వేల్పుల నరసింహా రావు,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ మాలోత్ మంగీలాల్ నాయక్, నరసింహారావు దారావత్ రాంబాబు, నర్వనేని పుల్లారావు,లక్ష్మి నాయుడు,ఆర్కే నాయుడు,సురేష్ రంశెట్టి.రాంబాబు, మోదుగు నరేందర్, మణికుమార్, తదిత రులు పాల్గొన్నారు.

## సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి:

మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలం అధ్య క్షులు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 7 లక్షల 76 వేల 500 రూపాయలను 29 మంది బాధితులకు చెక్కులు అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలైన గిరిజన, మధ్యతరగతి, బడుగు బలహీనవర్గాల ప్రజలకు రెక్క ఆడితేనే డొక్కాడే ప్రజలకు మెరుగైన వైద్యం చికిత్స చేయించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ప్రజల శ్రేయస్సు కొరకు ఇస్తున్న ఇంకా మరెన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొ స్తుందని కోరం కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బండ్ల రజిని, మండలం కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, మోకాళ్ళ పోషాలు,రవి, సర్దార్,ధర్మయ్య గౌడ్,మధు,ఎస్.సాయి,రేఖ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### సీసీ రోడ్లు , సైడ్ డ్రైనేజ్ 25 లక్షలతో శంకుస్థాపన




టేకులపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి:

మండలం కేంద్రంలో శంభుని గూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ లు 25 లక్షలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య అభివృద్ధి పనులకు మంగళ వారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కోరం అన్నారు. ఎక్కడా లేనివిధంగా ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పల్లెలు పల్లెల అభివృద్ధి జరుగుతేనే రాష్ట్రం బాగుంటుంది. దేశం బాగుంటుంది అని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు అని అన్నారు. ఇవే కాదు రాబోయే రోజులలో పేద ప్రజలకు ఉపయోగపడే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, మండల నాయకులు ఇది గణేష్, ఎం. పోశాలు, బండ్ల శ్రీనివాస్, ఎస్. సాయి, బి.ధర్మయ్య, పి ఆర్ ఎ ఈ నవీన్, స్పెషల్ అధికారి వెటర్నరీ డాక్టర్ సంతోష్, రేఖ శివాజీ, రవి, సర్దార్, మాజి సర్పంచ్ రేడియా నాయక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్

భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ 2024–25 కి కొరకు కాక తీయ యూనివర్సిటీ బాక్సింగ్ విభాగంలో 75 కేజీ – 80 కేజీల విభాగం కొరకు హన్మకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో జరిగిన సెలక్షన్స్ లో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎం సి సి యస్ సెకండ్ ఇయర్ చదువుతున్న వి.వి నయ్ సెలక్షన్ లో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే రన్నింగ్ 400 మీటర్స్ విభాగం లో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన సెలక్షన్ లో మొదటి సంవత్సరం బీకాం చదువుతున్న వి.శంకర్ నాయుడు పాల్గొని 4 వ స్థానంలో నిలచాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జాన్ మిల్టన్ క్రీడాకా రులకు కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు ఉపయోగించుకొని క్రీడాకా రులు శిక్షణ ద్వారా క్రీడల్లో ముందంజలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హవీలా ఇన్చార్జి పీడి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయస్డి వీసం కృష్ణయ్య మాట్లాడుతూ రిపబ్లిక్ ఆఫ్ ఇండియా ఈ రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చిందన్నారు. అయితే రాజ్యాంగానికి ఆమోదం లభించిన రోజు నవంబర్ 26 ను ఏటా భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటామని, దీన్నే సంవిధాన్ దివాస్ అని కూడా అంటామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని, పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, సామజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో భారత రాజ్యాంగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం ఉద్యోగులందరు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం (పర్సనల్) జివి మోహన్‌రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, డిజియం సివిల్ రవికుమార్, గుర్తింపు సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి యాదగిరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**చంద్రుగొండ, నవంబర్ 26(ప్రజా జ్యోతి):**

చంద్రుగొండ మండలంలో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బుధవారం మండల పరిధిలోని గానుగపాడు సహకార సంఘ పరిధిలో గల తిప్పనపల్లి ,తుంగారం, రాయికంపాడు, పోకలగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం 17 ఉండే విధంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని రావాలన్నారు. సన్న గుడ్లకు క్వింటాలకు రూ, 500 రూపాయలు ప్రభుత్వం బోనస్ ఇస్తుందని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఈవో లంకనరసింహారావు, సొసైటీకార్యదర్శి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్లు రామిశెట్టి సరళ, రాజబోయిన నాగేశ్వర రావు, రైతులు గాదే లింగయ్య, అంచే శ్రీను, సొసైటీ సిబ్బంది రంగిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇచ్చిన ప్రజలకు పాదాభివందనం

**ప్రజా ఆశీర్వాదమే అభివృద్ధికి కారణమైంది**

**6 గ్యారంటీల అమలులో ముందున్నాం**

**డిసెంబర్ 1 తేదీ నుండి 9వ తేదీ వరకు విజయోత్సవాలు నిర్వహిస్తాం**

**భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉంది.... ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**పనుల జాతర కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**అశ్వారావుపేట, నవంబర్ 26, ప్రజాజ్యోతి:**

సేవ చేసేందుకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని, వారి ఆశీర్వాదం వలనే నియోజకవర్గంలో నేడు అభివృద్ధి చేసేందుకు నాకు అవకాశం దొరికిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏమ్ఎల్ఏ జారే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, సామాజిక, ఆర్థిక బే, వివక్ష లేకుండా ప్రజలను ఏకతాటిపై కలిపి ఉంచడంలో రాజ్యాంగాన్ని ఎంతో కీలకపాత్ర అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారతదేశనిదని, అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పనుల జాతరలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.48.42కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. హలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని అందులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలోని పేరాయిగూడెం గ్రామంలో రూ.1.55 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వారికి అవసరమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నానని, అందుకు ప్రభుత్వం నుంచి కూడా పూర్తి సహకారం అందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అందరికీ అండగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆరు గ్యారెంటీల అమలులో ముందు ఉండటమే వారి విశ్వాసానికి కారణమన్నారు. రైతులకు వారు పండించిన పంటను ఇంటి వరకు తెచ్చుకునేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంట పొలాల నుండి బీటీ రోడ్ల వరకు గ్రావెల్ రహదారులు అవసరమైతే వెంటనే నిధులు కేటాయించి ఏర్పాటు చేస్తామన్నారు. పండిన పంటను తరలించుకునేందుకు రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని వారికి అవసరమైన రోడ్లు కోసం రూ.4.21 కోట్లు నిధులు ఉన్నాయన్నారు. వచ్చేనెల 9వ తేదీ లోపు రైతు రుణమాఫీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ మిండా హరిబాబు నార్లపాటి అశోక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాని అర్హులకు వర్తింప చేయాలి



**జూలూరుపాడు, నవంబర్ 26(ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండల వ్యాప్తంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ రాక ఎందరో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్ర కులాల పేదలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ తక్షణమే మండల వ్యాప్తంగా అర్హులైన అందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇచ్చి పేదలు ఆర్థికంగా బలపడే విధంగా కృషిచేయగలని ఈరోజు జూలూరుపాడు మండల కరెంట్ ఏఈ ఎస్. సతీష్ గారికి మెమొరాండం అందించడం జరిగిందని వివిధ పార్టీ కి చెందిన నాయకులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్, బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి, బిఎస్పి పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ జెర్రిపోతుల నరేష్ కుమార్, బుక్య నరసింహారావు, బాబూలాల్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా జియంకు ఘన సన్మానం




**ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:**

ఈనెల 30న పదవీ విరమణ చేయుచున్న ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను మంగళవారం ఇల్లందు ఏరియా జేకే 5 ఓసి, ఏరియా స్టోర్ లలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జేకే 5 ఓసి ఉద్యోగులు ఎంతో క్రమశిక్షణతో, రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువుకు ముందే చేదించడంలో సంస్థ నందు వారు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఇటు రక్షణలోనే కాకుండా పర్యావరణ పరమైన అంశాలపై ఎన్నో అవార్డులను అందుకున్నారని పేర్కొన్నారు. అదే విధంగా పూర్తి ప్రమాదరహితంగా ఉన్న అత్యుత్తమ గనులను ప్రతి ఏడాది కేంద్ర బొగ్గు శాఖ ఈ అవార్డుకు ఎంపిక చేస్తుందని, రక్షణను పెంపొందించడానికి, ప్రమాదరహిత గనుల్లో తిరిగి మేలైన వాటికి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ గనుల్లో జేకే5 ఓసి నిలవడం, ఉద్యోగుల రక్షణపై గల నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమన్నారు. ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం కోసం కృషి చేస్తున్న గని అధికారులు, ఉద్యోగులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జేకే కాలనీ వాసుల నీటి కష్టాలు తీర్చడానికి డి బ్లాక్ వద్ద నుండి జేకే సివిల్ ఆఫీసు వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి కాలనీ వాసులు, ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు నీటి కష్టాలు తీర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ అధికారి కృష్ణ మోహన్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, గని మేనేజర్ పూర్ణ చందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, నాగేశ్వరరావు, సుధాకర్, యూనియన్ నాయకులు సారయ్య, మహబూబ్, రమేష్, నవీన్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి: ఎంపీడీవో అశోక్

**చంద్రుగొండ, నవంబర్ 26(ప్రజా జ్యోతి):**



చంద్రుగొండ మండల పరిధిలోని పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరిగిందని వాటిపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో అశోక్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు అధికారులతో ఎంపీడీవో అశోక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను పంచాయతీల వారీగా ప్రదర్శించడం జరిగిందని వాటిలో అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాన్, వివిధ పార్టీల నాయకులు దారా బాబు, నల్లమోతు వెంకటనారాయణ , దారం గోవింద్ రెడ్డి ,వారాధి సత్యనారాయణ, మరకాల రవీందర్ రెడ్డి ,మేడ మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, గిరిజనులు వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

**–ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాచలం, నవంబర్ 26( ప్రజాజ్యోతి ):**

ఆదివాసీ గిరిజన గ్రామాల్లో రైతులు, గిరిజనులు వర్షపు నీటిని ఒడిసిపట్టి వివిధ రకాల పంటలతో పాటు పెరటి తోటలు, చేపలచెరువు, కూరగాయల పంటలు సాగుచేసి జీవనాధారం పెంపొందించుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏలోని కాన్ఫరెన్స్ హాల్లో భారత రూరల్ లప్లీ వుడ్ ఫౌండేషన్, ఈజీఎస్ ద్వారా గిరిజనులకు ఉపయోగపడే వనరులపై ఒరియంటేషన్ శిక్షణ అందించి వారికి సేంద్రీయ పంటల సాగుపై అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా కృషిచేయవచ్చన్నారు. ఒరియెంటేషన్ శిక్షణను మారుమూల ప్రాంత గ్రామాల్లో ఉన్న గిరిజన రైతులను గుర్తించి భారత రూరల్ లప్లీ వుడ్ ఫౌండేషన్ సభ్యులు అవగాహన కల్పించడానికి గ్రామాల్లో గ్రామసభల ద్వారా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులకు వారి పొలాల్లోనే నీటివనరుల నిల్వ చేసేలా వారికి మోటివేషన్ చేయాలన్నారు. దుమ్ముగూడెం మండలంలో కొత్తూరు, పెద్దకమలాపురం, దబ్బనూతల, జిన్నెలగూడెం, మంగువాయిబాడువ గ్రామాల్లో గిరిజన రైతులకు ఈజీఎస్ వి ద్వారా చెక్ డ్యామ్ నిర్మాణం, కెనాల్, పెరుకులేషన్ థాంక్స్ పనులు చేయించడం ద్వారా వర్షపు నీటిని నిల్వచేయవచ్చని, నిల్వనీటితో పెర్కులేషన్ట్యాంకులు చెక్ డ్యామ్లలో చేపలపెంపకం, కూరగాయలు పండించడం, మామిడితోటలు వేసి ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడటానికి అవకాశం కల్పించినట్లవుతుందని తెలిపారు. చర్ల, కరకగూడెం మండలాల్లో గిరిజన రైతులను గుర్తించి వ్యవసాయం చేసుకోవడానికి వారికి మోటివేషన్ చేయాలన్నారు. తొలుత సంబంధిత అధికారులకు వీటిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి దేవిద్రాజు, ఎస్వో భాస్కర్, ఎస్పీడీసీ ఉదయ్కుమార్, భారతరూరల్ లప్లీ వుడ్ బృందం సభ్యురాలు శిరీష, ఏపీఎంలు సుకన్య, బక్కయ్య, సాయినివర్మలు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుటారి రాజు

**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )**



ఫర్వాణ మీటింగ్ హాల్ గన్ ఫౌండ్రి హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆర్లగూడెం దుమ్ముగూడెం మండలంలో క్రాఫ్ట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బుటారి రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్రకౌన్సిలర్లు జి.హరిలాల్, కె.ముత్తమ్మ, బి.ప్రసాదరావు, కె.మాధవరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జె.సరళ, వి.సరియ, జెమహేష్, బి.రమేష్, డి.ఉమాదేవి జి.కిషన్, ఎస్.కృష్ణబాబు, బి.హనుమంతు, ఎండి.ఆసియా సుల్తానా వివిధ మండలాల బాధ్యులు బూటారి రాజు కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుటారి రాజు మాట్లాడుతూ... సమాజశ్రేయస్సు, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, మండల జిల్లా మరియు రాష్ట్ర కమిటీల మధ్య వారధిగా పనిచేస్తానని, బాల బాలికలు అందరికీ నాణ్యమైన సమానమైన విద్యను అందించేందుకు సంఘం చేసే కృషిలో పాలుపంచుకుంటానని, న్యాయమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దశగా అడుగులు వేస్తానని అన్నారు. తనను ఎన్నిక చేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం



**ఇల్లందు, నవంబర్ 26, ప్రజాజ్యోతి:**

దేశం, రాష్ట్రంలో అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సుదిమల్ల గ్రామ పంచాయతీ కొత్తూరు గ్రామంలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు, మాణిక్యారం పంచాయతీలోని మర్రిగూడెం వద్ద రూ. 25 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రానున్న కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీనవర్గాల పార్టీ అన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డానియల్, మాజీ వైస్ యంపిపి మండల రాము, నాయకులు రాంబాబు, కిన్నెర నర్సయ్య, పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, పద్మ, శారద, కాకటి భార్గవ్, చెన్నూరు కృష్ణ, ఆరెం కిరణ్, తాటి భిక్షం, వెంకటమ్మ, మూతి కృష్ణ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కొత్వాల




**పాల్వంచ (రూరల్ ), నవంబర్ 26, (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం నాగారం కాలనీ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను కొత్వాల ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో కొత్వాల మాట్లాడుతూ మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఉపాధి హామీ పథకం నుండి కోళ్ల పెంపకం షెడ్లు, గేదెల షెడ్లు, అజోల్ల గడ్డి పెంపకం, పండ్ల మొక్కల పెంపకం, వంటి పథకాలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ పథకాలను అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి డి ఎల్ పి ఓ రమణారావు, ఎంపీడీవో(ఎఫ్ఏసీ) & ఎంపీవో బొగ్గ నారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఏ.పీ.వో పోరండ్ల రంగా, ఏ.పి.ఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు సాయిరాం, శ్రీహరి ఉపాధి హామీ సిబ్బంది లక్ష్మి, శంకర్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, సేవియా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## భూపతి రావు కాలనీలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం



**భద్రాచలం టౌన్, నవంబర్ 26(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణంలోని భూపతి రావు నగర్ కాలనీలో మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు హక్కులు లభించాయని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగిరి చిట్టిబాబు దేవయ్య, గంగమ్మ, పద్మ, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కోర్టులో పీఠిక పఠనం



**భద్రాచలం, నవంబర్ 26 ప్రజాజ్యోతి:**

భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ పీఠిక పఠనం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కోసం చేసిన కృషిని వివరించారు. ఇతర గొప్పనేతల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా దేశప్రగతిని ఉజ్వలంగా గౌరవించుకుందామని, రాజ్యాంగ దినోత్సవం ప్రతి పౌరునికి తమ హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ దేశ సమగ్రతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ఎంవి.రమ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## గులాబీమయంగా భద్రాద్రి...

### బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ కు సర్వం సిద్ధం

**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణం గులాబీమయమైంది. బుధవారం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ , కో–కన్వీనర్ రేపార పూర్ణచంద్రరావుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ మండల జనరల్ బాడీ సమావేశానికి ఏర్పాట్లను పూర్తిచేశారు. సమావేశ ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, బ్రిడ్జి సెంటర్, డివైడర్ పొడవునా గులాబీ తోరణాలను అలంకరించి ముస్తాబుచేశారు. ఈ సమావేశానికి ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తాతా మధు, రేగా కాంతారావు. మాజీ ఎంపీ మాలోతు కవిత, రాష్ట్ర



నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు పాల్గొంటున్నారని, ఈ సమావేశానికి పట్టణంలోని అన్నివార్డులోని నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఆశీర్వదించారు......... అభివృద్ధి చేసి చూపిస్తా

10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో అవుతుంది.

ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా చర్ల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం



**చర్ల, నవంబర్ 26, (ప్రజాజ్యోతి ) :**

ఎన్నోవ్యయ ప్రయాసలకోర్చి భద్రాచల నియోజకవర్గ ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై,పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేశారు పేదవారి కష్టం తెలిసిన వాడిగా మండలంలో అపరిస్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి పేదవారికి అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. .మొదటగా మండల పరిధిలోని గుంపెన గూడెం గ్రామంలో 81 వేల రూపాయలతో వ్యయంతో చేపట్టబోతున్న కోళ్ల పారానికి శంకుస్థాపన చేశారు.అనంతరం లక్ష్మీ కాలనీ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయాల ప్రాంగణంలో మండలంలో వివిధ ప్రాంతాలలో కోటి 29 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే 36 పనుల సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలకు చేశారు.తదనంతరం లక్ష్మీ కాలనీ గ్రామంలో ఇందిరా క్రాంతి పదం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 3 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే కోళ్ల ఫారానికి శంకుస్థాపన చేశారు. కస్తూర్బా విద్యాలయంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.వీటితో పాటుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేకి సంబంధించిన డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం ఆయన పలు సమావేశాలలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు అనేక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడం లో భాగంగా నియోజకవర్గంలో మంగళవారం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు దానిలో భాగంగా కోటి 29 లక్షల రూపాయలతో పలు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, మూడు లక్షల 80 వేల రూపాయల వ్యయంతో కోళ్ల ఫారాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల కాలంగా మండలం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా తాను పేదవారికి అండగా ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. పూసుగుప్ప రైతులకు సంబంధించి 400 ఎకరాలకు సాగు నీరు అందించడానికి త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.అలాగే తిప్పాపురం, ఉయ్యాలమడుగు తదితర గిరిజన గ్రామాలలో అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి,మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదించినట్లు,బస్టాండ్ నుండి జూనియర్ కళాశాల వరకు రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటుగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డయాలసిస్ సెంటర్ ప్రారంభించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలలో మండల అభివృద్ధి అధికారి కె ఈదయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిఇఇ ఇర్ఫాన్, ఏఈ వాసు, ఏడిఏ సుధాకర్ రావు, ఐకెపి ఎపిఎం దేవమణి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,నాయకులు పొట్రు బ్రహ్మానంద రెడ్డి,పోలిన లంక రాజు,రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, ఇరుపవసంత్, కాంగ్రెస్ నాయకులు కాపుల కృష్ణార్జున రావు,సుందరి సురేష్,కొసరాజు రాజా, కాపుల నాగరాజు,పటేల్ వెంకటేశ్వర్లు, మడకం పద్మజ, కారంపూడి సాల్మన్, ఇందుల బుచ్చిబాబు,ఇర్పా శ్రీను, తోటమల్ల వరప్రసాద్, బోళ్ళ వినోద్, ఆలం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాపడిపూజ

–పూజల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ,నవంబర్26,(ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు,కార్తీక సోమవారం రాత్రి దేవాలయంలో 18 మెట్ల వద్ద జరిగిన మహాపడిపూజ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహమూర్తి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున గణపతి హోమం, పలు అభిషేకాలు పూజలు నిర్వహించారు,రాత్రి 18 మెట్ల కు ప్రత్యేక పూజలు చేశారు, గురుస్వాములు భక్తి గీతాలు ఆలపించారు,ఈ సందర్భంగా దేవాలయం నూతన అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కమిటీ సభ్యులను సన్మానించారు,ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవస్థానం ట్రస్టు సభ్యులు మేడిది సంతోష్ గౌడ్,కాల్వ భాస్కరరావు, బందెల శ్రీనివాస్,కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్,బండి లక్ష్మణ్, వేమారెడ్డి,దేవాలయ నూతన కమిటీ సభ్యులు,అయ్యప్ప దీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ




**భద్రాచలం, నవంబర్ 26( ప్రజాజ్యోతి ):**

రూ.5లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ పనులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని సీపీఐ ఆఫీస్ వద్ద సీసీ రోడ్డు పనులను ఆయన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పట్టణంతో పాటు మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించగా అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ ఇఫ్రాన్, ఏఈ శ్రీరాములు, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు నాయుడు, భాస్కరరావు, శివాజీ, త్రిమూర్తులు, మహేష్, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, రమాకాంత్, రాజీవ్, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, నవాబ్, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )**



భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## అశ్వరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచడమే లక్ష్యం



**చంద్రుగొండ, నవంబర్ 26( ప్రజాజ్యోతి ):**

అశ్వరావుపేట నియోజకవర్గం ప్రధాని లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం చంద్రుగొండలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యుత్ సబ్స్టేషన్కు వెళ్లే సిసి రోడ్డును ప్రారంభించి అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. పాసుబుక్కులు లేని రైతుల వర్గాన్ని కొనుగోలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవింద్ రెడ్డి, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ,మాలోతు భోజ్యానాయక్, తుమ్మలపల్లి సురేష్, బొర్రా సురేష్, ఫజల్ భక్ష్, సారేపల్లి శేఖర్, బడుగు శంకర్, సంక శంకర్ ,కృష్ణవేణి ,రాందాస్ కడియాల పుల్లయ్య, పంచాయతీరాజ్ శాఖ డీఈ సైదులు రెడ్డి ,విద్యుత్ శాఖ ఏడి రవికుమార్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంల వేతనాలు విడుదల చేయాలి




**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు 85 మందికి గత తొమ్మిది నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో, డీడీలకు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎంలకు తొమ్మిది నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారంతా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, ఈ విషయంపై పలుమార్లు ఐటీడీఏ పీవో, కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చినా ఇంతవరకు వేతనాలు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో 10 మందితో కమిటీని ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యులుగా పద్య, కౌసల్య, సరిత, లక్ష్మి, సుధారాణి, కుమారి, శ్రావణి, స్వరూప, శ్రావణి, నాగమణిలను జగీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ఏఎన్ఎంల సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి అవకాశం ఇచ్చారు...

**నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా....**

**కాంగ్రెస్ ప్రభుత్వమే రైతు ప్రభుత్వం...**

**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



**ములకలపల్లి, నవంబర్ 26, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కి అవకాశం ఇచ్చారని, విద్యా, వైద్యం మౌలిక వసతులలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా పనుల జాతరలో భాగంగా మండలకేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన క్యాటిల్ షెడ్ కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పంచాయితీ కార్యాలయంలో ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల అవసరాలను తీర్చేందుకు ఎన్నినిధులైన ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వెనకాదన్నారు. ఊరువాడ అభివృద్ధి చెందాలని నియోజకవర్గ వ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 50 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐదు లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పటు చేసిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభి మాట్లాడారు. ప్రభుత్వం కళాశాలకు మంజూరు చేసిన లాబ్ మెటీరియల్, ఎక్విప్మెంట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా వారి కలను సాకారం చేయాలన్నారు. ప్రతిమండలకేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం, చేస్తామన్నారు. యువతకు బంగారు భవిష్యత్తు వేయాలన్నధేయంతో స్కిల్ డవలప్మెంట్ సెంటర్ల ను ఏర్పటు చేయటానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జూనియర్ కళాశాల మరమ్మత్తు లకు 48 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని, కళాశాలను అద్భుతంగా తీర్చిదిద్ది, విద్యార్థులను ప్రయోజకులను చేయాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. మండలంలోని సుదూర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం మండలంలో సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు నెలల్లో పనులన్నీ పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామచంద్రాపురం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహాశీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, డి ఐ ఈ ఓ హెచ్ వెంకటేశ్వర రావు, ఎంపిఓ లక్ష్మయ్య, ఎపిఓ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, దమ్మపేట మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వాసం రాణి, కాంగ్రెస్ నాయకులు పర్వతనేని అమర్నాథ్, పెటేటి నరసింహారావు, గాది తిరుపతిరెడ్డి, కారం సుదీర్, తులసి, సునీత, శనగపాటి రవి, సురభి రాజేష్, గిరిబాబు, పాల్గొన్నారు

## ఘనంగాభారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ సంబరాలు

**రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు కరదీపిక వంటిది.**

**మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్...**



**అశ్వాపురం, నవంబర్ 26, ప్రజాజ్యోతి** అశ్వాపురంలో మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవతరణదినోత్సవవేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం సెంటర్ నుంచి మండల కార్యాలయానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పాలాభిషేకం చేసి, పూలదండతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టి సురేష్ మాట్లాడుతూ ఈ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దిశా దశ తెలియజేసిందని, భారత రాజ్యాంగం వల్ల ఈ భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ భారతదేశంలో రాజ్యాంగం లేనప్పుడు దళితులు గిరిజనుల పరిస్థితి చాలా అత్యంత దారుణంగా ఉండేదని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినాక వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని రాజ్యాంగాన్ని చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ భారత రాజ్యాంగాన్ని కొన్ని మతోన్మాద పార్టీలు వాళ్ల అవసరాల కోసం కొన్నిసార్లు సవరణలు చేశారని అది ముమ్మాటికి తప్పేనని అలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల కిరణ్, కరకపల్లి డేవిడ్, చెట్టి మనోజ్ కుమార్ తదితర మహిళలు పాల్గొన్నారు..

## ఇసుక ర్యాంపు నిర్వాహకుల లోపం - ప్రజల పాలిట శాపం

**ఇసుక విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్న అధికారులు, పాలకులు.**

**పరిష్కార మార్గం చేయాలంటూ ఎమ్మెల్యే తెల్లం కు వినతిపత్రం,: సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**




**చర్ల, నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** చర్ల మండలం సికత్తిగూడెం పంచాయతీలో ఉన్న ఇసుక ర్యాంపు లారీలు సికత్తిగూడెం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై 24 గంటలు వాహనాలు నిలిచిపోవడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని కోరుతూ గతంలో తెలియజేశాం. అయినా పరిష్కారం కాకపోవడంతో సమస్యను పరిష్కరించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది . అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ ఈ ఇసుక ర్యాంపుల కారణంగా ఏజెన్సీలో అభం శుభం తెలవని 22 మంది విద్యార్థులు యువకులు మరణించారని దీనిపై కనీసం స్పందించకుండా మళ్లీ ఇసుక ర్యాంపులకే పర్మిషన్లు ఇచ్చి ఆ వాహనాలను రహదారిపై నిలుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారన్నారు. ఆదివాసీలను అడ్డం పెట్టుకొని కాంట్రాక్ట్ అవతారాలు ఎత్తి కోట్లకు పడగలెత్తుతూ ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారని బహిరంగంగా తెలుస్తున్నదే అయినా అధికారులు పాలకులు పట్టించుకోవడంలేదని వారన్నారు. ఏజెన్సీలో ఆదివాసి హక్కులని చట్టాలను ఉల్లంఘన చేస్తూ ఆదివాసుల పేరుతో సొసైటీలు ఏర్పాటు చేసి రౌడీలను ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అంతేకాకుండా విచ్చలవిడిగా అధికార పార్టీ నాయకుల అండదండలతో వాహనాలను రోడ్లమీద తిప్పడంతో ఆదివాసి విద్యార్థిని యువకులు మరణిస్తున్నారని జిపి పల్లి ఎంపియుపిఎస్ పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాణాలకు భయపడి పంపడం లేదని లారీల రద్దీ వల్ల ఏర్పడే దుమ్ము ధూళితో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆయన అన్నారు. భూగర్భ జలాలు అడుగంటేలా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని దీని కారణంగా గోదావరిలో ఇసుక కరువై నీటిమట్టం పెరిగిందని దీనికి డెల్టా చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులు పర్యవేక్షణ 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వాతావరణ పర్యావరణశాఖ దీనిపైన చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ పార్టీగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్నపురెడ్డిపల్లి లో ప్రజా విజయోత్సవాలు



**చంద్రుగొండ, నవంబర్ 26( ప్రజా జ్యోతి ):** అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రజా విజయోత్సవాలు లో భాగంగా పలు కార్యక్రమాలు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్నపురెడ్డిపల్లి రాజాపురం పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నరసాపురం గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేసి విలేకరు సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములు వచ్చిన తర్వాత 11 నెలల కాలంలో చేసిన ప్రగతిని వివరించారు. ఎక్కడా రాజీ పడకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానానికి భక్తుడు విరాళం



**భద్రాచలం టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి )** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి అన్నదానానికి విజయవాడకు చెందిన నరసింహమూర్తి అనే భక్తుడు రూ. లక్ష విరాళం అందించారు. మంగళవారం ఆ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్ధప్రసాదాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి జిల్లాకు రెండు రజత పతకాలు

## ఎస్ జి ఎఫ్ లో సత్తా చాటిన గణేష్, అరుణ్ కృష్ణ



**కొత్తగూడెం, నవంబర్ 26(ప్రజాజ్యోతి ):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 23,24వ తేదీన హైదరాబాదు లోని లాలాగూడ మిక్స్డ్ రైల్వే స్కూల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో అండర్ 14 విభాగంలో 30 – 32 వెయిట్ కేటగిరిలో కొత్తగూడెం కి చెందిన ఆర్.గణేష్ రజత పతకం సాధించగా, 48 – 50 కేజీల వెయిట్ కేటగిరి లో కే.అరుణ్ కృష్ణ రజత పతకం సాధించి సత్తా చాటారు. మంగళవారం ఐడిఓసి లోని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి పరంధామ రెడ్డి లు గణేష్ అరుణ్ కృష్ణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ ఆర్. శ్రీనివాస్, సీనియర్ బాక్సింగ్ ప్లేయర్ మురారిలు పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.